సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,26 ఫిబ్రవరి 2024

నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం

- టిడిపి జనసేన కలయికను స్వాగతిస్తున్న ప్రజలు : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు, మేజర్ న్యూస్: పోడూరు మండలం వేడంగి గ్రామంలో 14వ రోజు ఇంటింటి పాదయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ ఎమ్మెల్యే గా రెండు సార్లు గెలిపించిన రుణం తీర్చుకునే విధంగా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవకునిగా పని చేశానని, మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత ఎక్కువగా పని చేస్తానని తెలిపారు. మొదటిసారి ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా నిలిపానని రెండోసారి అధికారం లేకపోవడంతో ప్రజా పనుల్లో కొంత కష్టమైనా ప్రజలకు అండగా తోడుగా ఉన్నానన్నారు. రాబోయే టీడీపీ జనసేన ప్రభుత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకువచ్చి ప్రజలకు అవసరమైన పనులు చేయించడంతోపాటు గతంలో కొద్దిగా మిగిలిన పనులను పూర్తి చేస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ఒక్కసారి ఛాన్స్ ఇస్తేనే రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని,మరోసారి ఇస్తే రాష్ట్రమే ఉండదని ఎమ్మెల్యే రామానాయుడు ఎద్దేవ చేశారు.

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 పరీక్షలు

-39 కేంద్రాల్లో 11,696 మంది హాజరు
-పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్,జెసి

ఏలూరు,మేజర్న్యూస్ : ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఏలూరు జిల్లాలో 39 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలకు 13,977 మంది హాజరు కావల్సి ఉండగా 11,696 (83.68%) మంది అభ్యర్థులు హాజరయ్యారనీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మరో 2,281మంది గైర్హాజరు అయ్యారన్నారు. ఏలూరు రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల,సిఆర్ రెడ్డి ఉమెన్స్ కళాశాలలో జరిగిన గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రూప్-2పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అభ్యర్థుల సంతకాల రిజిస్టర్లను చూశారు.రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంటు జరిగిందా లేదా అనే అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

గ్రూప్-2 పలు పరీక్షా కేంద్రాలను జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి సర్ సిఆర్ రెడ్డి కళాశాల,సెయింట్ థెరీసా స్కూల్,కె.పి.డి.టి స్కూల్ ల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాజరు,రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంటు తదితర అంశాలను ఆరా తీశారు. వీరి వెంట ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె ఖాజావలీ,ఎప్ పిఐసి జోనల్ మేనేజర్ కె.బాబ్జీ తదితరులు వున్నారు.

టిడిపి-జనసేన పొత్తులో ఇంకా తేలని నర్సాపురం,టీ.పి గూడెం

-భీమవరంపై కొనసాగుతున్న సస్పెన్స్?
-బిజెపితో పొత్తు కుదిరితే 'గూడెం', కైకలూరుకోరే అవకాశం!

ఏలూరు,సూర్యబ్యూరో : పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం,తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి టిడిపి-జనసేన పొత్తులో ఏ పార్టీ అభ్యర్థి బరిలోకి దిగుతారనేది ఇంకా తేలలేదు. ఈ రెండు పార్టీల తరపున టికెట్లు ఆశిస్తున్న ఆశావహులు ఇద్దరు కూడా సీటు నాదంటే నాదని పట్టు పట్టడంతో అటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఇటు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఏ పార్టీ పోటీ చేస్తుంది అనే అంశంలో తుది నిర్ణయం ప్రకటించలేదు. అదేవిధంగా భీమవరం స్థానం నుండి గతంలో ఓటమిపాలైన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మళ్లీ అదే స్థానం నుండి పోటీ చేయడానికి సంసిద్ధుల య్యారు. ఈ మేరకు ఇటీవల భీమవరం వచ్చి తెలుగుదేశం పార్టీ నాయకులు తోట సీతారామలక్ష్మి, పులవర్తి రామాంజనేయులు, బిజెపి రాష్ట్ర నాయకులు బాగా సత్యనారాయణ గృహాలకు వెళ్లి తనకు సహకరించాలని కోరారు. అయితే తాజాగా శనివారం తెలుగుదేశం-జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు సంయుక్తంగా ఉండవల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రకటించిన జాబితాలలో భీమవరం, నరసాపురం, తాడేపల్లి గూడెం నియోజకవర్గాలపై స్పష్టత ఇవ్వలేదు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 24 అసెంబ్లీ స్థానాలకు,3 పార్లమెంటరీ సీట్లకు పోటీ చేస్తామంటూ 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు.అలాగే 95 స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించారు. ఇందులోనూ నర్సాపురం,తాడేపల్లిగూడెం ,భీమ వరం లేవు.ఈ రెండు పార్టీల నుంచి టిక్కెట్ కోసం ఆశావహుల నుంచి గట్టి పోటీ ఉండడం, అధినాయకుల నుంచి కూడా హామీలు ఉండడం, మరోవైపు బిజెపి కూడా తాడేపల్లిగూడెం సీటు ఆశిస్తూ ఉండడంతో టిడిపి-జనసేన పార్టీలు ఎటు తేల్చుకోలేక ప్రస్తుతానికి ఉమ్మడి తొలి జాబితాలో తాడేపల్లిగూడెం సీటుపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోయారని పరిశీలకులు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో వాడేపల్లిగూడెం నుండి బిజెపి అభ్యర్థిగా మాణిక్యాలరావు పోటీ చేసి విజయం సాధించి, చంద్రబాబు మంత్రివర్గంలో పొత్తులో భాగంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా, కైకలూరు నుండి కామినేని శ్రీనివాస్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన విషయం విధితమే.దీనితో టిడిపి-జనసేను బిజెపి కూడా పొత్తులో భాగస్వామి అయితే తాడేపల్లిగూడెం, కైకలూరు నుండి నుంచి బిజెపి పోటీలోకి దిగే అవకాశం లేకపోలేదు.

ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి తాడేపల్లిగూడెం, నరసాపురం సీటుపై టిడిపి-జనసేన కూడా ఎటు తేల్చుకోలేని పరిస్థితిలో ఉన్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. భీమవరం నుండి దాదాపుగా పవన్ కళ్యాణ్ పోటీ చేయడం అనివార్యమని, అయితే త్వరలోనే అధికారకంగా ప్రకటిస్తారని జనసేన పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ రాజకీయ సందిగ్ధత ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో జరిగే టిడిమి జనసేన ఉమ్మడి భారీ బహిరంగ సభ తర్వాత మాత్రమే తొలగిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.

సీనియర్ నేత జెట్టి గురునాథం కాంగ్రెస్‌కు రాజీనామా

- త్వరలో వైఎస్సార్సీపీలో చేరిక

జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జంగారెడ్డిగూడెం ఏజెన్సీ ప్రాంతాల్లో మంచిపట్టున్న కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథ రావు ఎట్టకేలకు కీలక నిర్ణయం తీసుకున్నారు.కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు రాజీనామా పత్రాన్ని మెయిల్ ద్వారా పార్టీ అధ్యక్షులు ఖర్గేకు పంపించిన జెట్టి గురునాధరావు వెల్లడించారు. త్వరలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. కాగా జెట్టి రాకతో నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరుగుతుందని రాబోయేఎన్నికల్లోపార్టీగెలుపునకు దోహదపడు తుందని వైయస్సార్సీపి ప శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

28న జరిగే టిడిపి - జనసేన సమావేశానికి తరలి వెళ్లాలి

- మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదవేగి,మేజర్న్యూస్: పెదవేగి మండలం దుగ్గిరాలలోని నియోజకవర్గ కార్యాలయంలో చింతమనేని ప్రభాకర్ అధ్యక్షతన ఆదివారం జరిగిన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఈనెల 28న తాడేపల్లిగూడెంలో సమీపంలోని ప్రత్తిపాడులో ఉమ్మడి బహిరంగ సభకు దెందులూరు నియోజకవర్గం నుండి తెలుగుదేశం శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లాలని,అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ప్రజలకు సంపూర్ణ ఆమోదయోగ్యం కానున్న ఉమ్మడి మ్యానిఫెస్టో 2024లో'మనదే' విజయం అన్నారు. టిడిపి - జనసేన కూటమి బలాన్ని చూసి ఓర్వలేక వైసిపి చేస్తున్న కుయుక్తులను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని అన్నారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నర్సాపురం, మేజర్ న్యూస్ : సిపిఎం పార్టీకి విరాళాలు ఇవ్వండి ప్రజా ఉద్యమాలను బలపరచండి అంటూ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో రాయిపేట ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ఆ పార్టీ కార్యకర్తలు విరాళాలు సేకరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ మార్చి మొదటి వారంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలు నరసాపురం పట్టణంలో నిర్వహిస్తున్నా మన్నారు. సిపిఎం పార్టీ నిత్యం ప్రజా సమస్యల పై అనేక ఉద్య మాలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ పార్టీ ఉద్యమ పోరాట అవసరాలకు ప్రజల నుండే విరాళాల సేకరణ చేస్తుందన్నారు. నిత్యం ప్రజలు సిపిఎం పార్టీని ఆదరిస్తాం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యు లు పొగాకు నారాయణరావు, పొన్నాడ రాము,నోములకొండ, బొడసింగు అప్పారావు, టంకానీ నారాయణరావు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు

టి.నరసాపురం,మేజర్న్యూస్ : మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లుగా ఎఎస్ఐ వి జయ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొర్రంపాలెం గ్రామానికి చెందిన మహిళ శనివారం తెల్లవారుజామున ఉదయం సుమారు 2 గంటల సమయంలో టాయిలెట్‌కి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్ళ వద్ద ఆసూకి తెలియలేదు. భర్త ఫిర్యాదుతో ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జెసి

భీమవరం,మేజర్న్యూస్ : భీమవరం పట్టణంలోని శ్రీ విష్ణు కాలేజీ పరీక్షా కేంద్రంలో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం జరుగుతున్న గ్రూప్ -2 పరీక్ష నిర్వహణ తీరును జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అభ్యర్థుల సంతకాల రిజిస్టర్లను చూశారు. రోల్ నెంబర్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంటు జరిగిందా లేదా అనే అంశాలను పరిశీలించారు.

- ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు -

ఆదివారం నిర్వహించిన ఏపిపిఎస్సీ గ్రూప్ - 2 ప్రీలిమినరీ పరీక్షలు విజయవంతంగా ముగిశాయని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో 14,546 మందికి అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 12,336 హాజరయ్యారని, 2,210 హాజరు కాలేదని, హాజరు శాతం 84:80 గా నమోదు అయ్యిందని ఆయన వివరించారు. గ్రూప్ -2 పరీక్షల పర్యవేక్షణకు జిల్లా కలెక్టరేట్ నందు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడం జరిగిందని ,పరీక్షలు పూర్తయ్యే వరకు ఎటువంటి ఆటంకం ఏర్పడకుండా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్ చేయడం ఫలితంగా పరీక్షల నిర్వహణను పకడ్బందీగా పూర్తి చేయగలిగామన్నారు. కమాండ్ కంట్రోల్ రూంను పర్యవేక్షించిన ఇన్చార్జి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివ నారాయణ రెడ్డి ని,పరీక్షల నిర్వహణలో తోడ్పాటును అందించిన ఏపిపియస్సి సెక్షను అధికారి జె.జయంతి,ఏయస్వో ఏ.నాగ లక్ష్మి,జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారి పిహెచ్ జిఆర్ పాపారావు, పర్యవేక్షకులు టియల్ యస్ యస్ ప్రసాదు, సిబ్బంది,తదితరులను జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

కోడూరుపాడులో మన ఇంటికి 'గన్ని'

- ప్రజల్లో కార్యక్రమానికి ఆదరణ

భీమడోలు, మేజర్ న్యూస్. ఉంగుటూరు నియోజకవర్గం పరిధిలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మన ఇంటికి గన్ని కార్యక్రమంకు ఆదరణ లభిస్తుందని ఆ పార్టీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. మండలంలోని కోడూరుపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గన్ని వీరాంజనేయులు ఆదివారం మన ఇంటికి గన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు తిరిగి రానున్న ఎన్నికల్లో టిడిపిని పార్టీని ఆదరిస్తే కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. అంతకుముందు గ్రామంలో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో మమేకమ య్యారు. ఇదే కార్యక్రమంలో భాగంగా గన్ని వీరాంజనేయులు రామన్న ఎన్నికల్లో శాసనసభ్యులుగా ఎంపిక కావాలని కోరుతూ భీమడోలుకి చెందిన ఆ పార్టీ నాయకులు రాచప్రోలు రాజకుమార్ తన అనుచరులతో కలిసి భీమడోలు నుంచి గౌరీపట్నం మేరీ మాత ప్రార్థనాలయం వరకు పాదయాత్రను చేపట్టి పూర్తి చేశారు. యాత్ర పూర్తయిన నేపథ్యంలో గన్ని వీరాంజనేయులు చేతుల మీదుగా గ్రామానికి చెందిన 50 మంది విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, రాత అట్టలు అందజేశారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని టిడిపి ప్రముఖులు ,నాయకులు ,అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా అల్లూరి పద్మ వర్మ

పాలకొల్లు, మేజర్ న్యూస్: నరసాపురం పార్లమెంట్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలుగా అల్లూరి పద్మ వర్మ నియమితులయ్యారు. అల్లూరి పద్మ వర్మ గతంలో జిల్లా బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా, అమలాపురం పార్లమెంట్ కిసాన్ మొర్చ ఇన్చార్జిగా, వుమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సభ్యురాలిగా,హృది ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శిగా,నిరంతరం సమాజం సేవ కొరకు నియమ నిబద్ధతతో పనిచేసి ప్రజల పట్ల,భావంతో మహిళా సాధికాతకు పాటు పడే వ్యక్తి అని పలువురు పేర్కొన్నారు. ఇంత బాధ్యతను తనపై ఉంచిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు బొల్లినేని నిర్మల ,ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాధరాజు,రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్, క్లస్టర్ కో ఇన్చార్జ్ కోడూరి లక్ష్మీనారాయణ,రాష్ట్ర కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర ప్రవాస్ యోజన కన్వీనర్ పాక సత్యనారాయణ,పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ,మహిళా మొర్చా తాజా మాజీ అధ్యక్షురాలు శ్రీదేవి, నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ సుభాష్‌కి సంఘ పరివార క్షేత్ర పెద్దలకు,బిజెపి జిల్లా నాయకులకు,కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

దుష్టచతుష్టయాన్ని తరిమి కొట్టాలి : ఎంఎల్ఎ ఆళ్ల నాని

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరులోని 6వ డివిజన్‌లో కార్పొరేటర్ క్లస్టర్ 1 ప్రెసిడెంట్ సుంకర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఉపముఖ్యమంత్రి, శాసనసభ్యులు ఆళ్లనాని పాల్గొన్నారు. సుంకరవారి తోట పంచాయితి అఫిస్ రోడ్డులో గుర్రం ధర్మ ఇంటి వద్ద వైసిపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆళ్లనాని మాట్లాడుతూ పేదలకు సంక్షేమ వధకాలు ందకుండాఅడ్డుకునే గజదొంగల ముఠాలాంటిదుష్టచతుష్టయాన్నిరాష్ట్రంనుండి తరిమి కోట్టేందుకు మనమంతాసిద్ధంకావాలిఅనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్లు,గుడిదేశి శ్రీనివాస్,నూకపెయి సుధీర్ బాబు,మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరసు చిరంజీవి,క్లస్టర్ 3 ప్రెసిడెంట్ మంచెం మైబాబు,కోఆప్షన్ సభ్యులు, కార్పొరేటర్లు, కార్పోరేటర్ సుంకర చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోరాటాలలో ప్రజలు భాగస్తులు కావాలి

పెంటపాడు,మేజర్ న్యూస్ : సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పెంటపాడు మండలంలోని అల్లంపురం గ్రామంలో సిపిఐ పెంటపాడు మండల సమితి కార్యదర్శి కలింగ లక్ష్మణరావు సారధ్యంలో సిపిఐ నిధి సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూడా సిపిఐ పోరాటాలకు ,విరాళాలు ఇస్తూ, అవసరమైన వేళలో పోరాటాలకు సహకరించాలని అన్నారు. సిపిఐ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజా సమస్యలే తమ సమస్యలని, పార్టీలతో సంబంధం లేకుండా అధికార పార్టీ అయినా,ప్రతిపక్ష పార్టీ అయినా వారి తప్పుడు నిర్ణయాలను ఖండిస్తూ ప్రజలకు మేలు చేసే విధంగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఇనకోటి వెంకటరావు, దిద్దే నాగేశ్వరరావు, ముప్పిడి ప్రసాద్‌లు పాల్గొన్నారు.

తాటాకుతో వేసిన ప్రధాని చిత్ర పటాన్ని ఆవిష్కరణ

తాడేపల్లిగూడెం మేజర్ న్యూస్ : చిత్రకారుడు భూపతిరాజు గోపరాజు తాటాకు తో వేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీజీ చిత్ర పటాన్ని బిజెపి అసెంబ్లీ కన్వినర్ ఈతకోట తాతాజీ, బిజెపి రాష్ట్ర నాయకులు పసుపులేటి వెంకట రామారావు ఆవిష్కరణ చేసారు. రూ.9 వేలకు బిజెపి నరసాపురం జిల్లా మాజి ఉపాధ్యక్ష్యులు నరిశే సోమేశ్వరరావు ఖరీదుకు కొని స్వంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా నరిశే మాట్లాడుతూ చేతి వృత్తి ద్వారా తాటాకుతో అనేక మంది దేవుళ్ళ పటాలని చేస్తున్నారని మాకు ఈ దేశానికీ దేవుడిచ్చిన వరం నరేంద్ర మోడీ అని అందుకే మోడీజీ ఫోటో ఖరీదు చేసానని తెలిపారు. దీని వల్ల పేద కళాకారుడికి సాయం చేసినట్టు ఉంటుందని తెలిపారు.

వైసీపీ నేతకు గుడాల గోపి పరామర్శ

పోడూరు,మేజర్ న్యూస్: పోడూరు మండలం వేడంగి గ్రామం వైసీపీ నాయకులు కొట్టు నాని వెంకట సుబ్బారావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు, విషయం తెలుసుకున్న పాలకొల్లు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు,ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

శ్రీ నూకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్

ఏలూరు,మేజర్న్యూస్ : స్థానిక కొత్తపేటలో వేంచేసి ఉన్న శ్రీ నూకలమ్మ తల్లిని ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ పెద్ద బాబు సందర్శించారు. ఆలయ పూజారి ముందుగా మేళ తాళాలతో మేయర్‌కి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.షేక్ నూర్జహాన్ అమ్మవారికి చక్కెర పొంగలి, చీర, సారీ, కుంకుమ, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జనపరెడ్డి కనకశ్రీ రాజేశ్వరి కృష్ణ,వెల్లంకిరాజు ,జనపరెడ్డి కృష్ణ,రిజ్వాన్,సన్నీ రాయుడు, గొంతినరామకృష్ణ భావిశెట్టి కేశవ, నక్కనాగేశ్వరరావు,తనకాల లక్ష్మాజీ, సృజన కుమార్, ప్రసాద్, శ్రీధర్, శేఖర్, సంబంగికిరణ్, తదితరులు పాల్గొన్నారు

నేను కిడ్నీ బాధితుడిని.. ఆదుకోండి

పెదవేగి,మేజర్న్యూస్ : ఏలూరు జిల్లా పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామం, నా పేరు యడవల్లి మోషే రాజు, నాకురెండుకిడ్నీలుపాడైపోయినయాగతరెండు సంవత్సరాలు నుంచి డయాలసిస్ చేయించుకుంటున్నాను ,నేను చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాను నాకు తండ్రి చనిపోయడు, తల్లి ఒకటే ఉన్నది నాకు మ్యారేజ్ కాలేదు, నా కుటుంబం రోజువారి కూలీ చేసుకునే వారము నాకు ఇలా అవడం కారణం చేత నా కుటుంబం గడవడానికి చాలా ఇబ్బందిగా ఉంది అలాగే నాకు డయాలసిస్ చేసుకోవడానికి నాకు చాలా ఆర్థిక ఇబ్బంది ఉన్నది, కావున దాతలు ముందుకు వచ్చి నాకు సహాయం అందించగలరని ప్రార్థిస్తున్నాను, లినా ఫోన్ పే గూగుల్ పే నెంబర్లి9515557688,7386694072,

రంగస్థల కళాకారుల సభలో రంగ సురేష్, చాపల, పువ్వులకు సత్కారం

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:తాడేపల్లిగూడెం రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం 141 వ నెలవారీ సభా కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తమ్మిశెట్టి రంగ సురేష్ కు గౌరవ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ వృత్తిలో పాత్రికేయులు చేస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న గీతా మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ సత్కార గ్రహీత తమ్మిశెట్టి రంగ సురేష్, కళా సత్కార గ్రహీత చాపల వెంకట్రావు, ఉద్యోగుల పురస్కార గ్రహీత పువ్వుల ఆంజనేయులు ఆర్థిక సత్కార గ్రహీత బండారు బాలాజీ లతోపాటు పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రంగస్థల సంక్షేమ సంఘ అధ్యక్షులు సూరంపూడి రమణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులను విశేషంగా అలరించింది. అలాగే కళా సత్కార గ్రహీత చాపల వెంకట్రావు చేసిన ప్రత్యేక అభినయం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం గౌరవ సర్కార్ గ్రహీత, కళా సత్కార గ్రహీత, ఉద్యోగ పురస్కార గ్రహీతలకు సత్కారం నిర్వహించారు.

రాష్ట్రాన్ని నిలువునా దోచేసిన జగన్

– మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

పెదపాడు,మేజర్న్యూస్ : అవినీతి పాలనతో, లక్షల కోట్ల రూపాయల అక్రమార్జనే లక్ష్యంగా అధికారం చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని సహజ వనరులను కొల్లగొట్టి,ఇసుక, మట్టి అక్రమ త్రవ్వకాలతో, అక్రమ మద్యం అమ్మకాలతో, అధిక ధరలతో పేదవాడి జేబుకి చిల్లు పెట్టి రాష్ట్ర ప్రజల లక్షల కోట్ల రూపాయల సొమ్మును నిలువునా దోచేశారని ప్రభుత్వ మాజీ విప్, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదపాడు మండలం ఏపూరులో ఆదివారం జరిగిన బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ అవినీతిపరుడైన జగన్ సిఎం అవడం వల్ల, రాష్ట్రాన్ని యధేచ్ఛగా దోచేస్తూ , సంక్షేమ పథకాల పేరుతో ప్రజల్ని ఏమారుస్తూ, మోసం చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలంతా టిడిపి జనసేన కూటమికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని చింతమనేని ప్రభాకర్ కోరారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల పార్టీ అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ గుత్తా అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు కాసగాని రాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, సెక్రటరీ వీరంకి మురళి, యూనిట్ ఇంచార్జీ గుడిపుడి జయరాజు, రైతు సంఘం అధ్యక్షులు విశ్వనాథం, నియోజకవర్గ ఎన్నికల కోర్డినెటర్ ఇప్పిలి వెంకటేస్వరావ్ (వైవిఆర్), మాజీ జెడ్పిటిసి గారపాటి రామసీతా, మంచినేని శ్రీనివాస్, సహా పలువురు టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్ఛార్జు, యూనిట్ ఇన్ఛార్జు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి మోనిక పెర్సిస్‌కు డాక్టరేట్

నరసాపురంరూరల్,మేజర్న్యూస్: మండలంలోని రుస్తుం బాధ గ్రామానికి చెందిన వడ్లపాటి మోనికపెర్సిస్‌కు ఆంధ్ర యూనివర్సిటీ డాక్టరేట్ లభించింది. ప్రస్తుతం దర్బరేవు సచివాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. బిఎస్సి, బీఈడీ, ఎంబీఏ తదితర కోర్సులు చదివిన అనంతరం కొంతకాలం పాటు సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ విద్యా సంస్థల్లో అధ్యాపకురాలుగా పనిచేశారు. సచివాలయ ఉద్యోగుల నియామకానికి జరిగిన పరీక్షలలో ఉత్తమ మార్కులు సాధించి ఉద్యోగం పొందారు. ఇటీవల హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందారు. కలెక్టరేట్ పొందిన పెర్సిస్ ను పలువురు అభినందించారు.

వాలీబాల్ కిట్లు పంపిణీ

కైకలూరు, మేజర్ న్యూస్ : కైకలూరు మండలం ఆచవరం గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు బి ఎస్ ఆర్ ఆక్వా ట్రేడర్స్ అధినేత బూరు బోయిన శ్రీనివాసరావు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. మండవల్లి మండలంలోని లోకుమూడి బిఎస్ఆర్ కార్యాలయం నందు ఆయన చేతుల మీదుగా యువతకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలన్నారు. మీ అందరికీ ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం వాలీబాల్ టీమ్ యువకులు బిఎస్సార్ ను గ్రౌండ్ కి ఆహ్వానించి క్రీడాకారులందరూ పూలమాలలతో దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

చెక్ పోస్టుల దగ్గర అప్రమత్తంగా ఉండాలి : తహశీల్దార్ శుభాష్

టి.నరసాపురం,మేజర్న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా పోలీసులు చెక్ పోస్టుల దగ్గర అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శుభాష్ తెలిపారు. మండలంలోని తెలంగాణా సరిహద్దు మర్రి గూడెం పంచాయితీలోని లంకాలపల్లి చెక్ పోస్టును ఆదివారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీసులకు పలు సూచనలు చేసారు. అనంతరం మర్రి గూడెం, మక్కినవారిగూడెం గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సుభాష్ చంద్ర బోస్, శివ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్,కత్తి పద్మారావుపై ఆర్ఎస్ఎస్ అనుచిత వ్యాఖ్యలకు నిరసన

ఏలూరు,మేజర్న్యూస్ : విశ్వ విజ్ఞాని భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పట్ల,డాక్టర్ కత్తి పద్మారావు,వారి కుటుంబ సభ్యుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, భజరంగధళ్ లకు చెందిన మనువాదుల మతోన్మాదుల చర్యలను ఖండిస్తూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి సమావేశం జరిగిందని దళిత మహా సభ రాష్ట్ర నాయకులు నేతల రమేష్ బాబు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ నుండి ఎంతో మంది దళిత బహుజన నాయకులు పాల్గొన్నారని ఆయన తెలిపారు.

వసతి గృహం తనిఖీ చేసి,బస చేసిన సాంఘిక సంక్షేమ శాఖ జెడి

నూజివీడు,మేజర్న్యూస్: సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ వి.జయ ప్రకాష్ నూజివీడు లోని ఇంటిగ్రేటేడ్ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహము నందు ఆకస్మిక తనిఖీ చేసి శనివారం రాత్రి బస చేసారు. 10వ తరగతి విద్యార్థులతో పాఠ్యంశాల విషయమై,చదువుల విషయమై చర్చించారు. విద్యార్థుల ప్రగతిని ట్యూటర్లతో కలసి పరిశీలించారు. ఇంగ్లీష్ ట్యూటర్‌తో కలసి ఇంగ్లీష్ గ్రామర్ విషయములో విద్యార్థుల అవగాహనను గుర్తించుట జరిగింది. విద్యార్థులతో కలసి జిల్లా జాయింట్ డైరెక్టర్ రాత్రి భోజనం చేసి,భోజనము నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, అందిస్తున్న వసతుల గురించి విద్యార్థులను ఆరా తీశారు.

ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలి

ఏలూరు రూరల్,మేజర్న్యూస్ : రైతులకు ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జాలిపూడిలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ధాన్యం బకాయి సొమ్ములు చెల్లించి ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ముందుగా సొసైటీ సమీపంలోని రామాలయం వద్ద రైతులు,కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జనవరి 20 తర్వాత ధాన్యం అమ్మిన రైతులు,కౌలు రైతుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ కాలేదన్నారు. సొసైటీ మాజీ అధ్యక్షులు నందిగం రమేష్ మాట్లాడుతూ ధాన్యం బకాయిలు చెల్లించకపోవడం వలన అపరాల పంటను ఆశించిన తెగుళ్ల నివారణకు పురుగుమందులు సైతం కొనుగోలు చేయలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లూరి సుబ్బారావు, దొనకొండ బాబురావు, పంపన సత్యనారాయణ, నందిగం సత్య గణేష్,నక్కా రంగారావు,ఎం.ప్రసాద్, బి.శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

100 మందికి కృత్రిమ కాళ్లు ఉచిత పంపిణీ

ఏలూరు,మేజర్న్యూస్ : హేలాపురి లయన్స్ క్లబ్, ఏలూరు ఆధ్వర్యంలో ఆదివారం కృత్రిమ కాళ్ళ ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు కె.బి.రావు, సెక్రటరీ బొల్లా సత్యనారాయణ, కోశాధికారి డి.రమాదేవి,ప్రోగ్రాం ఛైర్పర్సన్ రావి పద్మకుమారి ఆధ్వర్యంలో సుమారు 100 మంది వివిధ కారణాలతో కాళ్ళు పోగొట్టుకుని ఇబ్బంది పడుతున్న వికలాంగులకు కృత్రిమ కాళ్ళు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మొదటి అడిషనల్ ఏలూరుజిల్లా సెషన్స్ జడ్జి జి.రాంగోపాల్,విశిష్ట అతిధిగా లయన్స్ జిల్లా మొదటి ఉప గవర్నర్ కాకరాల వేణు బాబు, ఆత్మీయ అతిధులుగా ఖమ్మం రోటరీ క్లబ్ పి.రంగారావు,డి.సాంబశివరావు లయన్స్ రీజియన్ చైర్మన్ వి.మల్లికార్జునరావు,జోన్ చైర్మన్ కుర్మా శ్రీనివాస్,పూర్వపు గవర్నర్లుడా.యార్లగడ్డ జగన్మోహనారావు, వల్లూరుపల్లి మురళీ మోహనరావు,జిల్లా నాయకులు ఎల్.వెంకటేశ్వర రావు, క్లబ్ నాయుకులు దాసరగణేష్‌బాబు,శానం మురళీకృష్ణ, వి.వెంకటేశ్వరరావు, దువ్వి హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

4న బుట్టాయిగూడెంలో సిపీఐ సదస్సు

కుక్కునూరు.మేజర్న్యూస్: మార్చి 4వ తేదీన ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండల కేంద్రంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా సీపీఐ పార్టీ నాయకుల,కార్యకర్తలు అభిమానుల సదస్సు నిర్వహించుతున్నామని,ఈ సదస్సుకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుక్కునూరు లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఇండియా కూటమి పోరాడుతుందన్నారు. మార్చి 4వ తేదీన బుట్టాయిగూడెంలో జరిగే సమావేశానికి జాతీయ కమిటీ సభ్యురాలు అక్కినేని వనజ,తదితర నాయకులు పాల్గొంటారని, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమిలో సిపిఐ, సిపిఎం కాంగ్రెస్ పార్టీ ఒక కూటమిగా జతకట్టిందని,మన జిల్లాలో కూడా సిపిఐ,సిపిఎం కాంగ్రెస్ 3 పార్టీలు ఉమ్మడిగా పోటీ చేయాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు. అందులో భాగం సిపిఐ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిపిఐ శ్రేణులు, పార్టీ నాయకత్వం సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య, సురేష్,వరకాశ్యామల,కూరాకుల బాబురావు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

ఏలూరు,మేజర్న్యూస్ : రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలకు ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్షలు రాసే అభ్యర్థులకు ఉండేలాగా ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి పటిష్టమైనటు వంటి పోలీస్ బందోబస్తును ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేశారు. ఎస్పీ ఏలూరు సిఆర్ఆర్ రెడ్డి కళాశాల,సి ఆర్ ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును ఆకస్మికము గా తనిఖీలు నిర్వహించారు.ఐజి అశోక్ కుమార్ పరీక్ష వ్రాసే కేంద్రాలకు వెళ్లి పరిశీలించారు.జిల్లా ఎస్పి తో మాట్లాడి పరీక్షల నిర్వహిస్తున్న తీరుని అడిగి తెలుసుకున్నారు. కాగా జిల్లా ఎస్పి అభ్యర్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని వాచీలు,సెల్ ఫోన్స్ పరీక్షా కేంద్రాలకు అనుమతించకుండా క్షుణ్ణంగా పరిశీలన చేస్తున్న విషయాలపై అధికారులతో తగిన సూచనలు సలహాలు,ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈరోజు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు గ్రూప్ టు స్క్రీనింగ్ టెస్ట్ ఎగ్జామినేషన్ జరుగుతున్నట్లు అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు వారు పటిష్టమైనటు వంటి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

12 లక్షల నిధులతో సుందరీకరణ

ఏలూరు,మేజర్న్యూస్ : ఆర్యవైశ్య సంఘ పెద్దలు అభ్యర్థన మేరకు ఏలూరు వసంతమహాల్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు పార్క్ ఆధునీకరణ అభివృద్ధి నిమిత్తం ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి 12 లక్షల నిధులతో సుందరీకరణ చేపట్టడం జరిగినది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ డిప్యూటీ సీఎం,శాసనసభ్యులు ఆళ్ల నాని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో లిఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు,డిప్యూటీ మేయర్లు గుడిదేసి శ్రీనివాస్,నూకపెయ్యి సుధీర్ బాబు మార్కెట్ యార్డ్ చైర్మన్ నెర్సు చిరంజీవి,అన్ని విభాగాల చైర్మన్లు తదితరు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమణ వాస్తవమే

– ఇవిగో సాక్ష్యాలు : మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య

నూజివీడు, మేజర్ న్యూస్ : నూజివీడు ఎస్ఆర్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన భూమి ఆక్రమణ జరిగినట్లు చేసిన ఆరోపణలకు తాను కట్టుబడి ఉన్నట్లు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య స్పష్టం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదరు భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను ఆయన చూపించారు. భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు 1977లో కోర్టు ద్వారా వచ్చిన మ్యాప్ ప్రకారమే తాము ఈ భూమిలో ప్రహరీ గోడను ఏర్పాటు చేసినట్లు చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. హై స్కూల్ ప్రాంగణంలో ఆక్రమణకు గురైన భూమికి సంబంధించిన లేఅవుట్ ను మీడియాకు చూపించారు. భూమిని అమ్మిన యజమానులే దానికి సంబంధించిన లే అవుట్ ను మార్కెట్లోకి పంపినట్లు తెలిపారు. సదరు భూమి విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ పాఠశాలను 1890 వ సంవత్సరంలో రాజా రంగయ్య అప్పారావు బహదూర్ అనే జమీందారు కట్టించారని, అప్పటినుండి ఇప్పటివరకు పాఠశాల ప్రాంగణం ఎలాంటి దురాక్రమణకు గురి కాలేదని తెలిపారు. జిల్లా పరిషత్, మున్సిపల్ అధికారులను, పాఠశాల, ఇతర అధికారులను సైతం సంప్రదించకుండా పాఠశాల ప్రాంగణంలో ప్రహరీ గోడలు కట్టడం నిబంధనలకు విరుద్ధం అని చిన్నం రామకోటయ్య అన్నారు. ఆక్రమణ, అక్రమ కట్టడాన్ని తొలగించకపోతే అధికారులను, పాఠశాల యాజమాన్యాన్ని, భూమి కొనుగోలు చేసినట్లు చెబుతున్న వారిని కూడా బాధ్యులను చేయవలసి వస్తుందని తెలిపారు. తాను ఈ విషయంలో న్యాయస్థానంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే ఆళ్ల నానికి సమస్యలు వివరించిన ఆటో,క్యాబ్ డ్రైవర్లు

ఏలూరు,మేజర్ న్యూస్: ఆటో, క్యాబ్ వాహనాలపై ఈ-చలానాలను రద్దు చేయాలని, సీసీ కెమెరాలు చలానాలు విధించడానికి వినియోగించడం నిలిపివేయాలని కోరుతూ ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నానికి ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి జె గోపి వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని తీసుకున్న ఆళ్ల నాని సమస్యలను పరిష్కరిస్తానని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారని అన్నారు. టి.శేఖర్ బాబు అనే ఆటో డ్రైవర్ కి రూ. 23,300, జే రాజు అనే ఆటో డ్రైవర్ కి రూ.19,700 ఈ చలానాలు వచ్చాయని, ఫైర్ స్టేషన్ సెంటర్లో గ్రీన్ సిగ్నల్ ఉన్నప్పటికీ చలానా వచ్చిందని చల్లా సురేష్ అనే డ్రైవర్ ఆళ్ల నాని కి తెలిపారని అన్నారు. ఈ విధంగా ఏలూరు నగరంలో అస్తవ్యస్తంగా, సాంకేతిక లోపాలతో సీసీ కెమెరాలు ఈ-చలానాలను విధిస్తున్నాయని వీటిని తక్షణమే రద్దు చేయాలని జే.గోపి డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రాన్ని సిఐటియు ఆటో యూనియన్ నాయకులు బుద్ధ నాగసూరిబాబు, చక్రాల అమర్ కుమార్, మెరుగు రాఘవ, బీవీ ఆంజనేయులు ఎస్ శివప్రసాద్, క్యాబ్ యూనియన్ నాయకులు బండారు శ్రీనివాస్, ఆటో, క్యాబ్ డ్రైవర్లు అందజేశారు.

కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంచర్ శిబిరం

నరసాపురం, మేజర్ న్యూస్ : ఎటువంటి మందులు, ఇంజక్షన్లు ఆపరేషన్లు అవసరం లేకుండా రోగాలను తగ్గించడమే ఆక్యుపంక్చర్ వైద్య ముఖ్య లక్షణమని ప్రముఖ ఆక్యుపంక్చర్, నేచురోపతి వైద్యులు కొండా శ్రీధర్ అన్నారు. ఆదివారం 9 వార్డు నందమూరి కాలనీ నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ పెమ్మాడి వెంకట శ్రీదేవి కోరిక మేరకు ఏర్పాటు చేసిన ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరంలో శ్రీధర్ వైద్య సేవలు అందించి మాట్లాడారు. ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం, పలు వ్యాధుల నివారణకు చిట్కాలు తదితర వాటి పై రోగులకు శ్రీధర్ అవగాహన కల్పించారు. తన కుటుంబ సభ్యుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆర్థికసాయంతో నరసాపురం పరిసర ప్రాంతాల ప్రజల కోరిక మేరకు గత సంవత్సరం నుంచి ప్రతి నెలా నిర్విరామంగా ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. మాజీ కౌన్సిలర్స్ పెమ్మాడి శ్రీదేవి మాట్లాడుతూ సమాజానికి కొవ్వలి ఫౌండేషన్ ద్వారా కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, కొండా శ్రీధర్ లు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ ట్రెజరర్ కొవ్వలి జయలక్ష్మి, మాజీ కౌన్సిలర్ సందక సురేష్, గునిశెట్టి రామకృష్ణ, పొన్నమండ మురళీ, వనమాల వెంకటరావు, నండా రామకృష్ణ, గూడాల సునీత, బి రాజేశ్వరి, సావిత్రి, నిమ్మకాయల బాబ్జీ, కామిరెడ్డి బాబు తదితరులు ఉన్నారు.

గారపాటి చౌదరిని గెలిపిస్తే శరవేగంగా ఏలూరు జిల్లా అభివృద్ధి

కామవరపుకోట,మేజం న్యూస్: పదహారేళ్లగా సమాజ సేవ చేస్తున్న గారపాటి చౌదరిని ఎంపీగా ఎన్నుకుంటే ఏలూరు ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందటం ఖాయమని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. ఆదివారం కామవరపుకోట మండలం కామవరపుకోట, కళ్ళచెరువు,తడికలపూడి గ్రామాల్లో బిజెపి నేత గారపాటి చౌదరి తరుపున జబర్దస్త్ కళాకారులు, సినీ గాయకులు పర్యటించి ప్రచారం నిర్వహించి సందడి చేశారు. మోడీ నేతృత్వం లోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి చేస్తున్న సేవలను వివరిస్తూ జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్(వినోదిని), ఇమ్మాన్యుయేల్ హాస్య భరిత ప్రదర్శనలు చేయగా. సినీ గాయకులు వినూత్న,అరుణ్ కౌండిన్య లు సినీ పాటలను స్థానికులను ఉర్రూతలూగించారు. పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై వీక్షించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ఏసు వర ప్రసాద్, కాకి చంటి, ఎస్సార్ లక్ష్మీ సూర్యనారాయణ రాజు, లక్ష్మీపతి, భానుపాల్గొన్నారు.

శ్రీ పెద్దింటి అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

కైకలూరు, మేజర్ న్యూస్ : కైకలూరు మండలం, కొల్లేటికోట గ్రామంలో శ్రీ పెద్దింటి అమ్మవారి దేవస్థానానికి ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి శ్రీ అమ్మవారిని దర్శించుకొని వారి వారి మ్రొక్కుబడులను చెల్లించుకొని, నైవేద్యములు సమర్పించుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రత్యేక ఏర్పాట్లు చేసినారు. ఎస్. నరేష్ (ఐ ఆర్ ఎస్) వారి దంపతులు శ్రీ అమ్మవారి దర్శనార్థమై వారి దంపతులను కార్యనిర్వహణాధికారి కె.వి. గోపాల రావు పూర్ణకుంభం, సన్నాయి మేళంతో ఆహ్వానం పలికి ఆలయ అర్చకులచే వేద మంత్రలతో విశేష పూజా కార్యక్రమములు జరిపించిన అనంతరం శేషవస్త్రాములతో, ఫులదండలతోని సత్కారించి అనంతరం తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. వి. గోపాలరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు.ఈ సందర్భంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు శ్రీ పెటేటి పరమేశ్వర శర్మ , మరియు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు,